


వేస్టర్లు స్కూల్లో పిల్లలకి పాఠాలు చెప్పేస్తున్నారు. మా వాడికి మాత్రం ఇంకా ఏడోక్లాసు పుస్తకాలు దొరకలేదు. ఎప్పుడు వెళ్లినా — 'ఇంకా రాలేదండి! ఈ నెలాఖర్లో రావొచ్చు!' అని పుస్తకాల షాపువాడు అంటున్నాడే తప్ప – 'పుస్తకాలు వచ్చాయండీ!' అన్నమాట ఈ రెండు, మూణ్నెల్ల నుంచీ విన్పించటంలేదు నాకు. పుస్తకాలు ఎప్పుడొస్తున్నాయో ?... ఎలా అయిపోతున్నాయో? ... అంతు చిక్కటం లేదు నాకు అప్పటికీ నాకుతెల్సిన ఓషాపుకి అడ్వాన్సిచ్చి వుంచేను కూడా. మా వాడు ప్రతిరోజూ, 'పుస్తకాలు ఎప్పుడు తెస్తావు నాన్నా?' అని అడుగుతూనే వున్నాడు. ఓ పది–పది హేన్రోజుల్లో వస్తాయట! – అని నే చెబుతూనే వున్నాను. కాని ... పుస్తకాలు మాత్రం దొరకటంలేదు. కొన్ని వేల మంది విద్యార్థులున్న మా వూరికి ఎప్పుడో కొన్నివందల పుస్తకాలుమాత్రమే రావడం — మెరుపు మెరిసి మాయమైనంత వేగంగా ఐపోవడం చాలా ఆశ్చర్యంగా వుంది నాకు. పుస్తకాల్లేకుండా మావాడేం చదువుతాడు ? ... రాబోయే పబ్లిక్ పరీక్ష ఎలా పాసవుతాడు ? ? ... పుస్తకాల సమస్య ప్రతిరోజూ సాయంత్రం నాకో న్యూసెన్స్‌గా తయారయింది. అన్ని షాపులు తిరిగేసరికి ప్రతి సాయంత్రమూ వ్యర్థమైపోతోంది. పుస్తకాలు దొరికే దాకా తనకి గొడవ తప్పదు. నిన్నటి కంటే కాస్త ముందుగా బయల్దేరానీరోజు — పుస్తకాల వేటకి.

కురుపాం మార్కెట్ నుంచి రీడింగు రూం దాకా వున్న పుస్తకాల షాపులన్నిటినీ గాలించాను. లాభం లేకపోయింది. మెయిన్ రోడ్డులోని మిగతా షాపుల్లో ప్రయత్నించి చూద్దామని బుక్ సెంటర్ వేపు నడవ సాగేను. హైకో ఫేబ్రిక్స్ జంక్షన్లో ఓ కుర్రాడు నిల్చుని వున్నాడు, ఎవరికోసమో ఇటు — అటు చూస్తున్నాడు. తన చేతిలో కొన్ని పుస్తకాలున్నయ్ అప్పుడే పుస్తకాల షాపులో కొన్నట్లున్నయ్. దగ్గర కెళ్లి చూశాను, అవి ఏడోతరగతి అచ్చు పుస్తకాలు!! ఇన్ని రోజుల్నుంచి ప్రయత్నిస్తున్నా— నాకు దొరకని పుస్తకాలు — ఈ కుర్రాడికెలా దొరికాయా!? అని కొన్ని క్షణాలు ఆశ్చర్యపోయాను.

"బాబూ! ఏడోతరగతి పుస్తకాలేనా?" అడిగాను తెలియనట్లు.

"అవునండి!" ఆ కుర్రాడు.

"ఏ షాపులో కొన్నావు బాబూ?" ...త్రంగా అడిగాను.

"అబ్బే! ఇవి క్రిందటేడు కొన్నవండీ! నా ఏడోక్లాసు ఐపోయింది. మా చు...బ్బాయొ...న్నాడు. వాడికిద్దామని తీసుకెళ్తున్నాను"

"పదరా రవీ!" అంటూ మరో కుర్రాడు వచ్చి తొందర చేసేసరికి ఆ పుస్తకాల కుర్రాడు వెళ్లిపోయాడు — తనతో కలిసి.

ఆశాభంగమైంది నాకు. పుస్తకాలు దొరికే మార్గం కన్పించనందుకు.

అబ్బ! క్రిందటేడుకొన్న పుస్తకాలైనా ఇంకా ఎంత క్రొత్తగా వున్నాయ్!? చాలా నీట్‌గా వుంచాడు పుస్తకాల్ని. మెచ్చుకోకుండా వుండలేకపోయాను.

దారిలో వున్న పుస్తకాల షాపులన్నీ తిరిగి తిరిగి జగదాంబ జంక్షన్‌దాకా వెళ్లాను. అక్కడున్న షాపులన్నీ వెదికాను, లాభం లేకపోయింది. ఇంచుమించు ప్రతిరోజూ నేను నా మిత్రులు— బాచి, రఘురాం, రామం రాజగోపాల్ ఫోటో స్టూడియో ప్రక్కనే వున్న పాత పుస్తకాల షాపు దగ్గర కలుసుకుంటాం. అక్కడికి వెళ్లాను.

మా వాళ్లంతా అప్పటికే వచ్చేశారు. ఆఫీసు సంగతులతో ప్రారంభమైన హాస్యాయణం— సినిమాల్లోకి మారింది. ప్రక్కనే వున్న స్తంభానికి జారబడి పరిసరాల్ని పరికిస్తూ మా వాళ్ల మాటల్ని వినసాగేను.

"నాలుగు రూపాయలకైతేనే నాకు కిట్టుబాటవుతుందండీ!" పాత పుస్తకాలు అమ్మేవాడు ఎవరితోనో అంటున్నాడు.

అటువేపు తిరిగాను.

"ఈ పుస్తకం కొని ఇంకా ఆర్నెల్లు కూడా కాలేదండీ! చూశారా? ఇంకా ఎంత కొత్తగా వుందో? పదిహేనురూపాయల పుస్తకానికి మరీ నాలుగు రూపాయలేవి

టండీ!'' పుస్తకం అమ్మబోతున్నతను అంటున్నాడు.

''పుస్తకం కొత్తగానే వుంది. నేనేం కాదనటంలేదే! ఐతే ఒక్క విషయం, మీలాంటివాళ్లు గమనించాలి. పుస్తకాల షాపు నుంచి ఇప్పుడే తెచ్చిన పుస్తకాన్నైనా నా దగ్గర సగం రేటుకే అడుగుతారండీ! నేనెలా బ్రతకను? మీలాంటి వాళ్ల దగ్గర కొన్న పుస్తకం మీద ఓ రూపాయి డబ్బులైనా నా కుండకపోతే ఎలాగండీ? మీరైనా చెప్పండీ!''

అతను మరేం మాట్లాడలేకపోయాడు

''సరే! ఐదూరూపాయలు తీసుకోండి!'' అంటూ ఐదురుపాయల కాగితం తన చేతిలో వుంచాడు—పాత పుస్తకాల షాపువాడు.

ఆ ఐదూ తీసుకుని అతను వెళ్లిపోయాడు.

మళ్లీ మా వాళ్ళ వేపు తిరిగి వాళ్ల హస్కాయణంలో మునిగిపోయాను. పదినిముషాలు ముందుకి జరిగాయ్.

''ఏడో క్లాసు పుస్తకాలున్నాయండీ? ఎవరో అడుగుతున్నారు షాపువాణ్ణి.

''ఆ, వున్నాయండి! కాని... నా దగ్గరున్నవి కొత్త పుస్తకాలండీ! పాతవి కావు. సెట్ పాతిక రూపాయలు— గైడ్లతో సహా! పుస్తకాల షాపులో ఐతే నలభై రూపాయలక్కూడా మీకు దొరకవు. అసలు పుస్తకాలు దొరకటంలేదు కూడా'' షాపువాడు.

అప్రయత్నంగా అటు తిరిగాను.

ప్రతిరోజూ వాణ్ణికూడా అడుగుతూనే వున్నాను పుస్తకాల గురించి. ఈ రోజు వాణ్ణి అడగనందుకు నన్ను నేను నిందించుకున్నాను.

అతను పుస్తకాల్ని ఆత్రంగా చూస్తూ అన్నాడు: ''మరీ పాతిక రూపాయలా? వో ఇరవై ఇస్తాను తీసుకోండి.''

''మరో రెండ్రూపాయ లిప్పించండి'' షాపువాడు.

''అదేవిటండీ? నేను మీకు ముందే మీకు చెప్పానుకదా? పాతికరూపాయ లిస్తానని. ఇప్పుడెవరికో ఇచ్చేస్తే ఎలా?'' కాస్త కోపంగా షాపువాడికి కన్నుగీటుతూఅన్నాను.

వాడిదగ్గర ఇదివరల్లో చాలాసార్లు పుస్తకాలు కొన్నాను. ఆ మాత్రం పరిచయం వుంది మా వ్య.

''అయ్యయ్యో! మీ సంగతి మర్చిపోయానండీ! సారీ సార్! వీరికిదివరకే ప్రామిస్ చేశాను అయిదు రూపాయలు అడ్వాన్సు తీసుకున్నాను కూడా. మళ్లీ ఈ వారంలో పుస్తకాలు రావొచ్చు. అప్పుడు మీకు తప్పకుండా వుంచుతాను'' షాపువాడు ఆవ్యక్తితో నొచ్చుకుంటూ అన్నాడు.

అతను నా వేపు అదోలా చూస్తూ వెళ్లిపోయాడు.

''ఇదిగో నీ వడిగిన ఇరవైరెండు రూపాయలకంటే మరో రూపాయి ఎక్కువే ఇస్తున్నాను తీసుకో'' అంటూ ఇరవైమూడు రూపాయలు వాడికిచ్చాను.

''అదేవిటండీ!? పాతికిస్తాననుకున్నాను'' అంటూ డబ్బు తీసుకున్నాడు వాడు.

హమ్మయ్య! పుస్తకాలు దొరికాయి గైడ్లతో సహా! సంతృప్తిగా వూపిరి పీల్చుకున్నాను. వాడు చెప్పినట్లు పుస్తకాలు చాలా కొత్తగా వున్నాయ్. ప్రతి పుస్తకం మీద ముందు పేజీలో 'రవి' అన్న పేరు గుండ్రంగా రాసి వుండటం చూసి కొన్ని క్షణాలు ఆశ్చర్యపోయాను.

''పదరా, రవీ! పోదాం'' అన్న ఆ కుర్రాడు 'రవి' అన్న ఆ కుర్రాడు చేతిలోని కొత్త పుస్తకాలు గుర్తొచ్చాయ్.

''సుమారు నలభై రూపాయలు విలువ చేసే ఆ పుస్తకాలు తనకు షాపువాడు ఇరవైమూడు రూపాయలకే ఇచ్చాడంటే 'రవి' అన్న ఆ కుర్రాడి దగ్గర షాపువాడు ఏ పదిహేనుకో కొని వుంటాడు. కానీ...ఆ కుర్రాడు తనడిగినప్పుడు తనకేగనక్క ఇచ్చి వుంటే కనీసం వో ఇరవై రూపాయలైనా తనిచ్చి వుండేవాడు. అప్పుడు ఉభయతారకంగా వుండేది కూడా'' అనుకుంటూ ఇంటిముఖం పట్టాను.

## తాజా కాలమ్

(8 వ పేజీ తరువాయి)

'అక్రమం' లాంటివి వున్నా అక్కడికి వెళ్లి వాటిల్లో దూకి నాయకత్వం తీసుకుని పోరాడే నైతిక స్థాయి గల మూర్తి అంటారు అందరూ ... ఆయన ఆంధ్ర వుద్యమం అయినా జె. పి. వుద్యమం ఐనా ఏదైనాసరే రంగంలోకి దూకి ప్రజాసేవ చేయడంలో వెనుకంజ వేయని వారు అని యీ నాటి యువతరం ఎరుగును ఐతే 'ఎన్ని యుద్ధాలు గెలిచారు?' అంటే చెప్పలేంగాని సిద్ధాంతం కోసం నీతికోసం పదవులకు ''త్యాగపత్రా''లు ఎన్ని రాశారు? అంటే లెక్కకి మించినన్ని అనవచ్చును. రాష్ట్రపతి, ముఖ్యమంత్రి, పార్టీ అధినేత లాంటి పెద్ద పదవులకి పేరెన్నిక చేసే టప్పుడు తెన్నేటి వారి పేరు తప్పక వినపడుతూంటుంది కాని ...

శ్రీ తెన్నేటి అధ్యక్షతను రాష్ట్రంలో జనతాపార్టీ నిర్మాణాత్మక కార్యకలాపాలు 'ముందుకు-పోతాయని'' -కాంగ్రెసు కాలూ చెయ్యీ కూడదీసుకొనే'' లోగానే యిది దాన్ని ఎదిరించే స్థాయికి చేరుతుందని చాలా మంది ఆశిస్తున్నారనడంలో తప్పులేదు.

[ వీ. జీ ]

## ఫాల్గుణుని డైరీ

(47 వ పేజీ తరువాయి)

**మందుకోసం వచ్చి**
**మాయచేసిన ఘనుడు!**

మద్రాసుకు చెందిన కరుణానిధినగర్‌లో వుంటున్న డాక్టర్ లక్ష్మణస్వామి అనే ఆయనింటికి ఆస్త్మాదగ్గు మందుకోసం తరుచు వెళ్ళే ముత్తు నాయుడ్ అనే ఒకతను ఆ డాక్టరు అందుదేశ్య, కూతురు శివకామితో కాస్త స్నేహం పెంచుకుని, ఆఖరికామె రోనాడు మాయచేసెత్తుకు పారిపోయు తా మానికి పదిమైళ్ళ దూరంలోవున్న ఇంప్సాకం అనే వూరికివెళ్ళి ఆపిల్లతన మనుమరాలని గ్రామంలో ఎవరో పర్చుకొట్టేశారని కట్టుకథచెప్పి నబులు వసూలు చేయనారంభించాడట. ... మర్నాడు దిన తంతి అనే తమిళ దినపత్రికలో వో ఆపిల్లఫోటోతో వివరాలొపేపర్లో వచ్చేసరికావూరి వారతన్ని చెట్టుకు కట్టేసి చితకబాది అతన్ని పోలీసులకు, ఆపిల్లని వారి తలిదండ్రులకు చేరవేశారట.

**పట్టపగలు ఆస్పత్రిలో రు ½ లక్షల దోపిడీ!**

కలకత్తాకు ఆ దిన ఖమాంబరా అనే ఆసుపత్రి పనివారికి జీతాలివ్వాలనే సదుద్దేశంతో బ్యాంకు నుంచి లక్షన్నర రూపాయలు తెప్పించి తనవద్ద ఆసుపత్రి సూపరింటెండెంటు పెట్టుకుని, అంత పనీ చేసేలోగా ఎవరో రివాల్వరు దుండగులు, చు ధనమంత అంతర్ధానమైపోయిందం.